GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 343 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : ఆగస్టు-06-2024 | పేజీలు : 3

## అభివృద్ధి పనులకు స్పీకర్, మంత్రి శంకుస్థాపన

**టీ మీడియా, ఆగస్టు 5,వికారాబాద్:**



వికారాబాద్ నియోజకవర్గంలో సోమవారం రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు రూ.60 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి నుండి రాళ్లచిట్టంపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు 12 కోట్ల వ్యయంతో, వికారాబాద్ పట్టణ కేంద్రంలో 4 సూటెడ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.6 కోట్ల వ్యయంతో అదేవిధంగా మర్పల్లి నుండి కోట్ పల్లి వరకు వివిధ అనుసంధాన రోడ్ల నిర్మాణానికి రూ.42 కోట్ల వ్యయంతో నిర్మాణ పనుల శంకుస్థాపనలు చేశారు.ముందుగా జిల్లా పర్యటనకు విచ్చేసిన శాసనసభ సభాపతి, మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సభాపతి, మంత్రి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, ఎస్ఈ వసంత నాయక్, ఇంచార్జ్ ఈఈ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్మన్ శంషాద్ బేగం, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణలో... పెట్టుబడులు పెట్టండి

## ప్రవాసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

**టీ మీడియా,ఆగస్టు 5,న్యూజెర్సీ (అమెరికా):**









"మీరు అమెరికాలో స్థిరపడి ఈ దేశ బలమైన ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డారు. ఇప్పుడు మన తెలంగాణలో మెట్రో, సెమీ అర్బన్, రూరల్ గా మూడు వలయాల ప్రాతిపదికగా జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి కోసం మీ వంతు సహాయ సహకారాలు అందించండి" అని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రవాస భారతీయులకు పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు నగరాలకు తదుపరి దశగా మహానగరంలో ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో అన్ని హంగులతో నాలుగవ నగరంగా మరో "ఫ్యూచర్ సిటీ" రూపుదిద్దుకోబోతోందని కరతాళ ధ్వనుల మధ్య వివరించారు. ఫ్యూచర్ సిటీ ప్రణాళికలో భాగంగా దేశం గర్వించేలా ప్రవాస భారతీయుల ఆర్థిక పెట్టుబడుల మద్దతు అవసరమని చెప్పారు.

"భారత దేశం మన జన్మభూమి. తెలంగాణలో మీవంతుగా ఆర్థిక పెట్టుబడులు పెట్టడం ధర్మం. మీరు పెట్టిన ప్రతి రూపాయికి ఎన్నోరెట్లు ప్రయోజనం చేకూరుతుంది. అందుకు నాదీ గ్యారెంటీ. రాష్ట్రాభివృద్ధికి మీ తోడ్పాటు, భాగస్వామ్యం ఎంతో అవసరం. అది మీకు, మీ జీవితాలకు తప్పకుండా ఎంతో సంతృప్తినిస్తుంది" అని రేవంత్ రెడ్డిగారు సభికుల హర్షధ్వానాల మధ్య చెప్పారు.

అధికారంలోకి వచ్చీ రాగానే చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. "మేం అధికారం లోనికి రాగానే విద్యార్థులకు, నిరుద్యోగులకు, రైతులకు, టీచర్లకు ప్రజల కిచ్చిన ప్రతి వాగ్దానన్ని నేరవేరుస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉద్యోగ నియామకాలు, రుణమాఫీ, 500లకే గ్యాస్ సిలండర్, 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్తు పథకాలు నిరంతరాయంగా అందిస్తున్నాం. ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కంకణ బద్దులమై ఉన్నాం" అని తెలిపారు. పాలనలో సమతుల్యతను పాటిస్తూ భవిష్యత్తులో వేగవంతమైన రాష్ట్ర స్థిర ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు.

సమావేశానంతరం సిఎం రేవంత్ రెడ్డి ఇన్వెస్టర్లతో మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలంగాణలో ఏర్పాటు కాబోయే భారీ కార్పొరేట్ సంస్థల గురించి విశదీకరించారు. తెలంగాణలో సాఫ్ట్ వేర్, ఫార్మా, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ కేర్, ఫ్యూచర్ టెక్ రంగాల్లో చైనా దేశానికి ప్రత్యామ్నాయంగా తెలంగాణ ఎదిగేలా చర్యలు తీసుకోనున్నట్లు దానికి ప్రవాస భారతీయుల పెట్టుబడులకోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.



## బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింస

### 300కి చేరిన మృతుల సంఖ్య

- షేక్ హసీనా రాజీనామా..
- సైన్యం అల్టిమేటం

**టీ మీడియా, ఆగస్టు 5,ఢాకా :**

స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో హింస చెలరేగింది. వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి గతకొన్నిరోజులుగా ఆందోళనల చేస్తున్నారు. ఆ దేశ ప్రధాని షేక్ హసీనా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని నినదిస్తున్నారు. విద్యార్థులను అదుపుచేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులకు విద్యార్థులకు జరిగిన ఘర్షణల్లో కేవలం ఆదివారం ఒక్కరోజే వంద మంది మృతి చెందారని మీడియా వెల్లడించింది. వీరిలో రంగ్‌పూర్ సిటీ కార్పొరేషన్‌కు చెందిన హిందూ కౌన్సిలర్ హరధన్ రారు హర కూడా ఉన్నారు. ఈయన 4వ వార్డు కౌన్సిలర్ అని ది డైలీ స్టార్ దినపత్రిక నివేదించింది. ఇస్కాన్, కాళి దేవాలయాలతోసహా హిందువులకు చెందిన గృహాలు, దేవాలయాల్ని ఆందోళనకారులు లక్ష్యంగా చేసుకున్నట్లు మీడియా నివేదికలు సూచించాయి.కాగా, ఈ హింసాత్మక నిరసనల్లో రంగ్‌పూర్‌కు చెందిన హిందూ కౌన్సిలర్ కాజల్ రారు కూడా మృతి చెందారని న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తెలిపింది. అక్కడ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి కర్ఫ్యూ అమలులో ఉంది. సోమవారం కూడా కర్ఫ్యూ కొనసాగుతుంది. బ్యాంకులతో సహా అన్ని సంస్థలను మూడురోజులపాటు మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆసుపత్రులు, నీరు, గ్యాస్ విద్యుత్ వంటి అవసరమైన సేవలు నిరవధికంగా పనిచేస్తున్నాయి.

సోమవారం ఆందోళన కొనసాగనున్న నేపథ్యంలో పోలీసులు ప్రధాని కార్యలయం చుట్టూ భారీగా మోహరించారు. పిఎం కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారులు మూసివేశారు. బారికేడ్లను ఏర్పాటు చేసి పెట్రోలింగ్ నిర్వహించారు.బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో భారతీయులు ఆ దేశానికి వెళ్లొద్దని, తదుపరి నోటీసు వచ్చేంతవరకు వెళ్లొద్దని భారత విదేశీ వ్యవహారాల

మిగతా 3లో..

## తెలంగాణ స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర



- వెల్లడించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

3లో..





## పరిస్థితులు మారాయి మీరూ మారండి

- జిల్లాల కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

**టీ మీడియా, ఆగస్టు 5,అమరావతి:**

రానున్న ఐదేళ్లలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలు, అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందన్నారుసీఎంచంద్రబాబునాయుడు. సెప్టెంబర్ 20 నాటికి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అవుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఇచ్చామని, దానికి కమిటై ఉన్నామన్నారు. సింపుల్ గవర్నమెంట్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ మా విధానమన్నారు. పరదాలు కట్టడం, చెట్లు నరకడాలు ఉండ కూడదన్నారు ముఖ్యమంత్రి. అమరావతిలో జరిగిన జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను అందర్నీ కంట్రోల్ చేస్తున్నానని అంటూ పరిపాలన అనేది సర్వీసు మూడ్‌లో ఉండాలని, అధికారాన్ని చెలాయించే పద్ధతిలో ఉండడం సరికాదని సున్నితంగా హెచ్చరించారు. ఇన్నాళ్ల మారిదిగా రాజకీయాలు లేవని, ఇప్పుడు మారాయని గుర్తు చేశారు.1995 నాటి చంద్రబాబును చూస్తారని అంటున్నానని, మీరు ఇంకా ఆ స్పీడ్ రాలేదని చురకలు అంటించా రు ముఖ్యమంత్రి. త్వరలో ఆకస్మిక తనిఖీలకు తాను వస్తానని చెప్పకనే చెప్పారు. ఆనాడు.. మంత్రులు, అధికారులు పరిగెత్తారు.. పరిగెత్తించామన్నారు. మేం పని చేస్తామని, మీతో పని చేయిస్తామన్నారు. విజన్ 2020ని ఆనాడు చాలామంది ఎగతాళి చేశారని, ఇప్పుడు విజన్ 2047 టార్గెట్ అని గుర్తుచేశారు.ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నవారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. విష ప్రచారం చేస్తున్నవారికి కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 36 మందిని చంపేశారని ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశారని దుయ్యబట్టారు. ఆ పేర్లు అడిగితే ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలో భట్టిప్రోలు వ్యవహా రాన్ని వివరించారు. ఇలాంటి విషయాలపై రైట్ టైమ్‌లో చెప్పకపోతే ఫేక్ వ్యక్తులు సోషల్‌మీడియాలో ఇష్టానుసారంగా బురద జల్లే అవకాశం ఉందన్నారు.ప్రతీ విషయాన్ని హ్యూమన్ యాంగిల్‌లో చూస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు సీఎం . వల్గర్ లాంగ్వేజ్ వాడడం, అధికారం ఉందని పెత్తందారిగా వ్యవహరించడం ఉండకూదన్నారు. ప్రతి నెలా ఒకటిన 'పేదల సేవలో' పేరుతో కొత్త కార్యక్రమం చేస్తున్నామన్నారు. మనందరం ప్రజల కష్టాలు తెలుసుకుని, పేదరికం లేని సమాజం కోసం పని చేయాలన్నారు.మనం తీసుకునే నిర్ణయాల వల్ల వ్యవస్థలే మారే పరిస్థితి ఉంటుంది. మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. మనమంతా కష్టపడితే 2047 నాటికి ప్రపంచంలోనే మనం నంబర్ వన్‌గా ఉంటాం. ఈ కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగరాయబోతోంది. ప్రజావేదికలో ఆనాటి సీఎం కలెక్టర్ల సదస్సు పెట్టి కూలగొట్టేశారు. విధ్వంసంతో పాటు పనిచేసే అధికారులను పక్కనబెట్టారు.. బ్లాక్ మెయిల్ చేశారు. బ్రాండ్ ఏపీని దెబ్బతీసేలా గత ఐదేళ్ల పాలన సాగింది. ఒకప్పుడు ఆంధ్రా అధికారులంటే దిల్లీలో ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు చులకన భావం కలిగే పరిస్థితిని తీసుకొచ్చారు.ఆ పరిస్థితిని నుంచి అందరు బయటపడి కొత్త దనంతో మెరుగైన ఫలితాలను అందించాలి" అని కలెక్టర్ల్‌కు పిలుపు ఇచ్చారు.. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు.

## నేరం రుజువు కాకుండానే మహిళపై థర్డ్ డిగ్రీ..

- కొడుకు ముందే బట్టలు విప్పించి
- 10 రోజుల కిందట ఘటన ఇప్పుడు వెలుగులోకి

**టీ మీడియా, ఆగస్టు 5, హైదరాబాద్:**





దొంగతనం చేసిందని ఓ దళిత మహిళను అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌లో దారుణంగా కొట్టారు. పోలీసు దెబ్బలకు, ఆ థర్డ్‌డిగ్రీ ఎఫెక్ట్‌కి నడవలేని స్థితికి చేరుకుందా మహిళ.. కదల్లేని స్థితిలో తీవ్ర నొప్పులతో అల్లాడుతోంది.. 10 రోజుల కిందట జరిగిన ఈ ఘటన ఇప్పుడు వెలుగులోకి రావడంతో తెలంగాణ ప్రభుత్వం వెంటనే యాక్షన్‌లోకి దిగింది. బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఓ మహిళను కొట్టి చిత్రహింసలకు గురిచేశారు. నిజం ఒప్పుకోవాలని తల్లితోపాటు కొడుకును కూడా దారుణంగా కొట్టారు. కొట్టిన దెబ్బలకు స్పృహ తప్పి మూర్ఛ పోగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఫిర్యాదుదారుడితో బాధితురాలి తలకు కాళ్లకు జండుబామ్ రాయించారు.. ఆ తర్వాత ఏమన్నా జరుగుతుందేమోనని.. ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటాహుటిన తరలించారు. ప్రస్తుతం దెబ్బలు తిన్న మహిళ తీవ్ర అస్వస్థతతో ఇంట్లో నరకయాతన అనుభవిస్తోంది. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. చోరీ కేసులో మహిళను చితక్కొట్టిన పోలీసులపై సీరియస్ అయిన సీఎం రేవంత్ రెడ్డి.. షాద్‌నగర్ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు.. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అంశాన్ని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి కూడా సీరియస్‌గానే తీసుకున్నారు. షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామితో సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డిని వెంటనే హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు.

### అసలేం జరిగిందంటే..

సైబరాబాద్ పరిధిలోని షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో 2 వారాల కిందట ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. 24 తులాల బంగారం, 2 లక్షల నగదు పోయిందంటూ నాగేందర్ అనే వ్యక్తి గత నెల 24వ తేదీన షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పక్కింట్లో ఉంటున్న వారిపై అనుమానం ఉందంటూ ఫిర్యాదు చేశాడు.. నాగేందర్ ఇచ్చిన ఫిర్యాదుతో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి విచారణ ప్రారంభించారు. మొదట రామ్ రెడ్డి మరో నలుగురు సిబ్బందితో సునీత, భీమయ్య దంపతులను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆ తర్వాత భర్త భీమయ్యను వదిలేసిన పోలీసులు.. తొమ్మిదవ తరగతి చదువుతున్న కుమారుడు 13 ఏళ్ల జగదీష్ ను అదుపులోకి తీసుకున్నారు.. తల్లి, కొడుకులను ఇద్దరినీ ఒక దగ్గరే ఉంచి వివరాలు సేకరించారు.. నిజం చెప్పడం లేదంటూ తల్లి కొడుకులను కొడుతూ తమదైన శైలిలో ఇంటరాగేషన్ చేశారు.

డిఐ రాంరెడ్డి తన కొడుకు ముందే కొడుతూ.. చిత్రహింసలకు గురి చేసినట్లు బాధితురాలు సునీత పేర్కొంది. పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చిన రాత్రి వివస్త్రను చేసి.. కాళ్ల మధ్యన కర్రలు పెట్టి బూటు కాళ్లతో తొక్కుతూ.. తన కన్నకొడుకు జగదీ శ్వర్ ముందే చితకబాదారంటూ పేర్కొంది.. దొంగతనం నేరం ఒప్పుకోకపోవడంతో జగదీశ్వర్‌ను కూడా అరికాళ్ళపై లబ్బర్ బెల్ట్‌తో కొట్టారని బాధితురాలు పేర్కొంది.. కొడుతున్న దెబ్బలకు తాళలేక మూర్ఛపోయి స్పృహ తప్పిపోగా తనను ఇంటికి పంపించారని ఆవేదన వ్యక్తంచేసింది.. అది కూడా తనపై ఫిర్యాదు చేసిన వ్యక్తి కారులోనే ఇంటికి పంపించారని పేర్కొంది..

### బంగారం దొరికింది..

నాగేందర్ ఇంట్లో బంగారం పోయిందని ఆరోపణలు ఎదురుకుంటున్న బాధితురాలు సునీత ఇంటి ముందు బంగారం దొరికిందని, ఈ దొంగతనం చేసింది సునీతనేనన్న ఆరోపణలపై ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు అరాచకం సృష్టించారు. అయితే మొత్తం 26 ఆరు తులాల బంగారం, 2 లక్షల నగదు పోయిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారాని.. అందులో నుండి ఒక తులం బంగారం నాలుగు వేల రూపాయలు రికవరీ చేసినట్టు పోలీసులు చెబుతున్నారు.

### అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశాం: డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి

ఈ దారుణ ఘటనపై షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని వివరణ కోరగా సునీత అనే మహిళపై కేసు నమోదు చేశామని ఆమెపై విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు.. విచారణలో భాగంగా స్టేషన్ కు తీసుకు వచ్చామని అన్నారు. అయితే బంగారం ఆమె తీసుకుందని గ్యారెంటీ లేదని.. అది విచారణలో తేలుతుందన్నారు. నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి పది రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకు రిమాండ్ ఎందుకు చేయలేదనే విమర్శలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.. పోలీసులు కొట్టిన దెబ్బలతో ప్రస్తుతం బాధితురాలు అస్వస్థతకు గురై తీవ్రంగా ఇబ్బంది పడుతోంది.. మరో వ్యక్తి సాయంతోనే కదిలే పరిస్థితి ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పరామర్శ

ఈ విషయం తెలిసుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. నేరం రుజువైతే రిమాండ్‌కు తరలించాలి కానీ ఇలా విచక్షణారహితంగా దాడి చేయడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్పందించిన హరీష్ రావు.. ఈఘటన ఇప్పుడు రాజకీయంగానూ చర్చనీయాంశమైంది. మానవ హక్కులను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. పోలీస్ అధికార దుర్వినియోగానికి ఈ ఘటన నిదర్శనమని అన్నారు. మహిళపై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేపై అనర్హత వేటు తప్పదు

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**టీ మీడియా, ఆగస్టు 5,న్యూఢిల్లీ :**



పార్టీ మారిన ఎమ్మెల్యేపై అనర్హత వేటు తప్పదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న కెటిఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు.. న్యాయకోవిదులతో చర్చించారు. అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ %ొ% పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బిఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందన్నారు. కోర్టు తీర్పు ద్వారా నెల రోజుల్లోనే ఫిరాయింపు నేతల అనర్హత అంశంలో స్పష్టత వస్తుందన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవని.. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని అన్నారు. రాజ్యాంగ నిపుణులతో పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశమవుతుందని, బిఆర్ఎస్ తరఫున త్వరలోనే సుప్రీం కోర్టులో కేసు వేస్తామని చెప్పారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్‌కు త్వరలోనే కోర్టుల సహాయంతో సరైన గుణపాఠం చెబుతామని కెటిఆర్ హెచ్చరించారు.

## మృతుల సంఖ్య 222..

- కేరళ ప్రభుత్వ అధికారిక ప్రకటన

**టీ మీడియా ,ఆగష్ట 5, తిరువనంతపురం :**



వయనాడ్‌లో గాలింపు మరియు సహాయక చర్యలు ఏడో రోజుకి చేరుకున్నాయి. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో అధికారికంగా మృతుల సంఖ్య 222కి చేరినట్లు కేరళ ప్రభుత్వం ప్రకటించింది. మృతుల్లో 37 మంది చిన్నారులు సహా 88 మంది మహిళలు ఉన్నారని తెలిపింది. 172 మృతదేహాలను కుటుంబసభ్యులు గుర్తించారని పేర్కొంది. జులై 30న భారీ విపత్తును ఎదుర్కొన్న ముండక్కై, చూరలమల, మరియు అట్టమల ప్రాంతాలపై కప్పబడిన బురద నుండి సహాయక బృందాలు 180 శరీర భాగాలను వెలికితీశాయని వెల్లడించింది.మృతదేహాలు, శరీరభాగాలకు ఫోరెన్సిక్ వైద్యులు పోస్ట్‌మార్టమ్ నిర్వహించారని, కుటుంబసభ్యులను గుర్తించేందుకు డిఎన్ఎ శాంపిల్స్‌ను సేకరించినట్లు తెలిపింది. సుమారు 206 మంది గల్లంతయ్యారని పేర్కొంది. రెస్క్యూటీమ్స్ విస్తృతంగా గాలిస్తున్నందున మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. భూమిలోకి చొచ్చుకువెళ్లే రాడార్లు, డ్రోన్‌లను నియంత్రిస్తున్న నిపుణులు గుర్తించిన నాలుగు అంశాల ఆధారంగా గాలింపుపై దృష్టి సారించామని అటవీశాఖమంత్రి ఎ.కె.శశీంద్రన్ వయనాడ్‌తో మీడియాతో పేర్కొన్నారు. ఇరువంజిపురా నదిపై చూరల్‌మల మరియు ముండక్కైని కలిపే బెయిలీ వంతెనకు ఇరువైపులా గాలింపు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. గుర్తించని 31 మృతదేహాలు, 158 శరీర భాగాలను సోమవారం దహనం చేసినట్లు రెవెన్యూ మంత్రి కె.రాజన్ తెలిపారు.విపత్తు జోన్‌లోకి ప్రవేశించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. సుమారు 1,500 మంది ప్రభుత్వ సిబ్బంది, సమాన సంఖ్యలో వాలంటీర్ల సాయంతో సహాయక చర్యలు చేపడుతోంది. ఆహార భద్రతా విభాగం అధికారుల ముందస్తు అనుమతితో స్వచ్ఛంద సంస్థలు 'రక్షిత జోన్' వెలుపల ఆహారాన్ని పంపిణీ చేపడుతున్నాయి. సహాయ బృందాలకు ఆహారం అందించేందుకు ప్రభుత్వం కమ్యూనిటీ కిచెన్‌లను ఏర్పాటు చేసింది. డిజాస్టర్ జోన్‌లో కార్మికులకు సహా ఇతరులకు డ్రోన్ ద్వారా ఆహారాన్ని అందిస్తోంది.

# మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి



**టీ మీడియా, ఆగస్టు 5, వనపర్తి బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీల్లో పరిశుభ్రత, మొక్కలు ఆటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి పిలుపునిచ్చారు. ఆగస్టు 5 నుండి 9 వ తేది వరకు 5 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా కాపాడుకొవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. 33 శాతంగా ఉండాల్సిన అటవీ చెట్లు కొట్టేయడం వల్ల గణనీయంగా పడిపోయింది అన్నారు. తద్వారా వన్పర్తి జిల్లాలో సరైన వర్షాలు పడటం లేదని చెప్పారు. పశ్చిమ కనుమల్లో అటవీ శాతం ఎక్కువగా ఉండటం వల్ల మహారాష్ట్ర, కర్నాటకలో కురుస్తున్న వర్షాలకు కృష్ణ నది ప్రవాహం వస్తుందన్నారు. నల్లమల అటవీప్రాంతంలో చాల వరకు చెట్లు నరికివేయడం వల్ల ఇక్కడ వర్షాలు లేవన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో స్వచ్ఛదనంతో పాటు విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలనే ఉద్దేశ్యంతో 5 రోజుల పాటు ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ వారీగా రోజుకో కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టి 5 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించిందన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ప్రతి రోజూ చెత్త సేకరణ, పరిసరాల పరిశు భ్రత, మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుందన్నారు. ప్రజలు సైతం తమ ఇళ్ళలో, పరిసరాల్లో పరిశుభ్రం చేసుకొని స్థలం ఉన్న ప్రతిచోటా మొక్కలు నాటాలని తద్వారా జిల్లాలో అటవీ శాతాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మొక్కలు నాటి శ్రమదానం చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, జిల్లా అధికారులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన చిన్నారెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 5, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 36 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి, విలేకరుల సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం నుండి 36 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1,50,000 వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగింది. ప్రతి నియోజకవర్గంలో 3500 మందికి అర్హులైన ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరుగుతుంది.త్వరలోనే వితంతువులకు,వృద్దులకు 4000, వికలాంగులకు 6000 రూపాయల వరకు పెన్షన్లు పెరుగుతుంది.రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుంది.కేంద్రంలో అమలు చేస్తున్న విధంగా రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ కాలెండర్ విడుదల చేయడం జరిగింది.వనపర్తి లో కూడా మహిళా సంఘాలకు క్యాంటీన్ కేటాయించడం జరుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కదిరే రాములు, కోట్ల రవి,నందిమల్ల యాదయ్య, కమ్మర్ మియా, కిరణ్ కుమార్,గంజాయి రమేష్,దివాకర్,రోహిత్, రాగి వేణు,చెన్నా రాములు, కోళ్ల వెంకటేష్,చీర్ల జనార్ధన్, నారాయణ, రాములు యాదవ్,బాబా,పరశురాం,ప్రవీణ్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,బాలరాజు, పాండురావు,గద్దం వినోద్, ఆవుల చంద్రశేఖర్ ,ఆసిఫ్,రవి,చరణ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి పుట్టినరోజు రోజు మొక్కలు నాటాలి

- పలుస శంకర్ గౌడ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు

**టీ మీడియా, ఆగస్టు5, వనపర్తి బ్యూరో :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల గ్రామంలో లతీఫ్, పవన్, విజయ్ విద్యార్థుల పుట్టినరోజు సందర్బంగా మొక్కలు నాటడము జరిగింది.ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయుడు శంకర్ గౌడ్ మాట్లాడాడు.ప్రతి విద్యార్థి పుట్టినరోజు తప్పనిసరిగా స్కూల్లో లేధా ఇంటి అవరణలో మొక్కలు నాటాలి. ప్లాస్టిక్ సంచులు, కాకుండా గుడ్డ సంచులు వాడుదాము. పాఠశాల పరిసరాలను శుభ్రముగా ఉంచాలి జాతీయ పండుగలు సందర్బంగా కూడా మొక్కలు నాటాలి అన్నారు..మన జీవితం లో విల్యైనా మొక్కలు నాటుదాము అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు వెంకటేష్, మైనోద్దీన్, ఈశ్వర్ రెడ్డి, బాలమ్మ, కవిత విద్యార్థులు పాలుగొన్నారు.



## ఇందిరానగర్ -2 లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**టీ మీడియా , ఆగస్టు 5, పెద్ద దోర్నాల :**

పెద్దదోర్నాల మండలంలోని స్థానిక ఇందిరానగర్ లో ని అంగన్వాడీ కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం సౌజన్య, చింతల పీహెచ్సీ ప్రభుత్వ వైద్యులు యాగ్నిక్,ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో సమావేశం నిర్వహించారు, ఈ క్రమంలో తల్లులతో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ కల్తీ లేని తల్లిపాల విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తల్లిపాల ప్రయోజనాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలియజేశారు, తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని బిడ్డకు రెండు సంవత్సరాలు వయసు వచ్చేంతవరకు తల్లిపాలు ఇవ్వవచ్చునని తెలియజేశారు, ముర్రుపాల విశిష్టత గురించి పుట్టిన బిడ్డకు ఉపయోగపడేఅనేక పోషక విలువలతో కూడి, వ్యాధి నిరోధక శక్తి పెంచే గుణం మురుపాలలో ఉంటుందని క్షుణ్ణంగా వ్యవహరించారు ఈ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త షేక్ బిబి, ఆశా వర్కర్లు,వై, రాణి, వై,రాణమ్మ, కటికల ప్రావీణ్య, నాగమ్మ, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం కు పూర్వవైభవం

**టీ మీడియా, ఆగస్టు5, గోదావరిఖని ప్రతినిధి:**

రామగుండంకు బంగారు భవిష్యత్తు తీసుకొచ్చే దిశగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని సోమవారం రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. స్పెషల్ డెవలప్మెంట్ పండు నిధులు రూ45 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మేడిపల్లి సెంటర్లో శిలాఫలకం ఆవిష్కరించి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ మాత్రమే కాకుండా టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 100కోట్ల పనులకు కూడా టెండర్ ప్రక్రియ పూర్తయిందని అన్నారు. అతి త్వరలో రామగుండం నగరం అభివృద్ధిలో గణనీయమైన మార్పు కనబడుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో కొంత ఆలస్యం అయినప్పటికీ ప్రస్తుతం అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ల సహకారంతో డివిజన్ లోని చిన్నచిన్న పనులపై కూడా దృష్టి సారించి పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నగరాభివృద్ధిలో భాగంగా చేపడుతున్న పనుల్లో భాగస్వాములై సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రామగుండం నగరంలో కాలుష్యం పెరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతతో ప్రతి ఇంట్లో మొక్కలు పెంచడంతోపాటు నగరపాలక సంస్థ నాటిన మొక్కలను సంరక్షించి నగరంలో పచ్చదనం పెంపొందించాలని సూచించారు. వర్షాకాలంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా గుంతలు పూడ్చుడానికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కార్పొరేటర్లు, ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల పోస్ట్ కార్డు ఉద్యమం

**టీ మీడియా, ఆగస్టు 5, వనపర్తి బ్యూరో :**



సుప్రీంకోర్టు ఇటీవల ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రాలకు అధికారాలు కల్పించడం కోసం ఇచ్చిన ఆదేశాలకు నిరసనగా వనపర్తి జిల్లా కేంద్రంలోని మాల మహానాడు ఉద్యోగుల ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ఆదివారం ప్రారంభించారు .ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, భారత ప్రధానికి, భారత రాష్ట్రపతికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి , పోస్ట్ కార్డు ద్వారా ఉద్యమాన్ని ప్రారంభించారు. పోస్ట్ కార్డులో ఏబిసిడి వర్గీకరణను ఆపాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ చేసే అధికారాలు లేవని అందుకు విరుద్ధంగా ఏబిసిడి వర్గీకరణ పై రాష్ట్రాలకు అధికారాలు ఇస్తూ ఆదేశాలు ఇవ్వడం సరికాదు అన్నారు. వెంటనే సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ఇచ్చిన తీర్పును సమీక్షించి ఉపసంహరించుకోవాలని మాల ఉద్యోగులు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తన వైఖరిని మార్చుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి ఆర్టికల్ 341 కాపాడుకుంటామని వారు హెచ్చరించారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీలను అందరం సోదరులాగ ఉండి రాజ్యాంగాన్ని జనాభా ప్రాతిపదికన అధిక వాటా కోసం పోరాడుతామని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యుత్సాహం ప్రదర్శించి ఒక వర్గానికి అనుకూలతను ప్రకటించడం అప్రజాస్వామ్యమని ఆరోపించారు. అదేవిధంగా మాలల యొక్క అవసరం ముఖ్యమంత్రి కి లేదా అని వారు ప్రశ్నించారు ఇకనైనా సమదృష్టితో చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగులు కంటే నిరంజన్ అయ్యా, మోజర్ల కృష్ణ, చెన్నకేశవులు, మూల ఆంజనేయులు, జెట్టి వెంకట్ స్వామి, జెట్టి రాంబాబు, కంటే చిన్న నిరంజన్ అయ్యా, బండారు శ్రీనివాసులు డాక్టర్ శ్రీకర్ రిటైర్డ్ ఐటిఐ ప్రిన్సిపల్ఆవుల కురుమూర్తి రిటైర్డ్ ఆర్టీసీ కంట్రోలర్ చందాపూర్ బాలస్వామి . పి శ్రీనివాసులు శ్రీకాంత్ దాసరి కృష్ణ శ్రీమతి సంధ్యారాణి ఎం నాగన్న . నాగేశ్వర్ జిల్లా కోర్టు ఉద్యోగులు జెట్టి మోహన్ రామకృష్ణ బాలు నవీన్ విష్ణు రామకృష్ణ భాను జగత్ పల్లి హుస్సేన్ రాజనగరం మలిపెద్ది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఎన్నోవెటర్ కార్యక్రమం

**టీ మీడియా, ఆగస్టు 5, వనపర్తి బ్యూరో :**



ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో నూతన ఆవిష్కరణలను వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున పరేడు గ్రౌండ్ లో ఎంపిక అయిన ఆవిష్కరణకు ఒక ప్రత్యేక స్టాల్ కేటాయించి అందులో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం ప్రజావాణి అయిన ఆ అంతరం జిల్లా అధికారులకు సూచిస్తూ మనం చేసే రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలిగించే ఏదైనా సమస్యను తక్కువ ఖర్చుతో కానీ కొత్త విధానంతో కానీ ఒక పరికరంతో లేదా ఒక ఆలోచనతో సులువుగా పరిష్కరించడాన్నె ఆవిషకరణ అంటారని తెలిపారు. ఇలాంటి నూతన ఆవిష్కరణలను గుర్తించి ఆవిష్కర్తలకు ప్రభుత్వం ద్వారా మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి వారికి ఆర్థిక లబ్ధి చేకూర్చేందుకు ఇంటింటా ఎన్నోవెటర్ అనే కార్యక్రమం ద్వారా నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో వ్యవసాయ రంగంలో లేదా మరే ఇతర రంగంలో అయిన సమస్యను సులువుగా పరిష్కరించేందుకు విద్యార్థులు, యువకులు కొత్త విధానాలను అవలంభిస్తుంటారు అలాంటి వారిని గుర్తించి ఇంటింటా ఇన్నోవేటర్ వాట్సాప్ ద్వారా నమోదు చేయించాలని సూచించారు. నమోదు చేయడానికి వాట్సాప్ నెంబర్ 9100678543 లో ఆవిష్కర్త పేరు, చిరునామా, ఫోన్ నెంబర్, ఆవిష్కరించిన అంశము క్లుప్తంగా రాసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోడానికి ఆగష్టు 10 చివరి తెదిగా పేర్కొన్నారు.

## విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలి

- కేవీపీఎస్ డిమాండ్

**టీ మీడియా, ఆగస్టు 5, వనపర్తి బ్యూరో :**




పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మె స్ చార్జీలు పెంచాలి కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్లు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు కొనసాగిస్తాం అని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, గంధం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు తెలిపారు. ధర్నా కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల, రేణుక, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సాంఘిక సంక్షేమ ఎస్ఎంఎచ్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కేవీపీఎస్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భగత్ గంధం ఉపాధ్యక్షులు వెంకట్ రాములు మాట్లాడుతు గత వారం రోజుల నుంచి వనపర్తి జిల్లాలో ఉన్న 14 మండలాల్లో గల సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు హాస్టల్ స్థితిగతులు అధికారుల పర్యవేక్షణ అనేక అంశాలపై సర్వే కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు ఏ హాస్టల్ కి వెళ్లి చూసినా అనేక సమస్యలతో హాస్టళ్లు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న విద్యార్థులకు ఈ సంవత్సరం ప్లేట్లు గ్లాసులు దుప్పట్లు బెడ్లు ఇవ్వలేదని విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మరుగుదొడ్లు టాయిలెట్స్ లేవని ఆడుకోవడానికి ఆట వస్తువులు క్రీడా మైదానాలు సొంత భవనాలు లేవని అన్నారు ఉన్న హాస్టల్లో వర్షాకాలం వస్తే గుంతలు పడి నీళ్లు మల్లుతున్నాయని దీనివల్ల దోమలు అపరిశుభ్రత ఏర్పడి పిల్లల అనారోగ్యాలకు కారణమవుతుందని జిల్లా అధికారుల పర్యవేక్షణ కోరవడిందని అన్నారు రెండు నెలల నుంచి పిల్లలకి ఇవ్వాల్సిన కాస్మోటిక్ చార్జీలు మెస్ ఛార్జీలు ఇవ్వలేదని రోజువారీగా పిల్లలకు అవసరమయ్యే వస్తువులు కొనలేక ప్రభుత్వ సహకారం అందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ రంగానికి బడ్జెట్ పెంచి సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులందరికీ మెస్ ఛార్జీలు పెంచి ఇవ్వాలని పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. జిల్లాల్లో హాస్టళ్లకు సొంత భవనాలు లేక ఉన్న భవనాలు పాతవి కావడం వల్ల వర్షం వస్తే నీళ్లు ఇంకడం కిటికీలు దర్వాజాలు తలుపులు కరెంటు బల్బులు స్విచ్లు ఫ్యాన్ అరకొరగా ఉండి దోమల బెడద ఉందని అన్నారు మౌలిక వసతులు సక్రమంగా లేక ఆడపిల్లలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంక్షేమ హాస్టళ్లు ఎస్ఎంఎచ్ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని పెండింగ్ లో ఉన్న ప్యాకెట్ మనీ డబ్బులు ఇవ్వాలని మెనూ సక్రమంగా అమలు చేయాలని నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని వర్కర్లుగా పనిచేస్తున్న వారికి పెండింగ్ జీతాలు ఇచ్చి రెగ్యులర్గా వారి జీతభత్యాలు ఇవ్వాలని జిల్లా అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . విద్యార్థులకు 15 రోజులకు ఒకసారి హెల్త్ చెకప్ లు చేయడానికి డాక్టర్లు నియమించాలని కోరారు అనంతరం వివిధ రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ ఆదర్శ్ సురభి కి అందించడం జరిగింది. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ధర్నాలో పాల్గొన్న విద్యార్థులందరికీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు గంధం ఘట్టన్న, బీసన్న, శరత్, రాజేష్, డి చంద్రశేఖర్, హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి సిరికి సాయం

**టీ మీడియా ఆగస్టు 5 గోదావరిఖని ప్రతినిధి:**



చదువుల తల్లి కునారపు సిరి తన రెండు కిడ్నీలు చెడిపోయి బాధపడుతూ వైద్యం చేపించుకునే స్తోమత లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిరికి వైద్య ఖర్చులకోసం చిన్నారి సహస్ర తన పుట్టినరోజు సందర్భంగా ప్యాకెట్ మనీ రూ1000/- వెలుగు సామాజిక స్వేచ్ఛ గా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్ఫూర్తి లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్టిపిసి జంగాలపల్లి ప్రాంతానికి చెందిన కుణారపు పోచం తన కుమార్తె కునారపు సిరి ఈ సంవత్సరం ఇంటర్ సీఇసిలో 1000 కి 927 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచిందని తెలిపారు. ఇలాంటి చదువుల తల్లికి 12 ఏళ్ల వయసులోనే ఆటో ఇమ్యూన్ వ్యాధికి గురై రెండు కిడ్నీలు కోల్పోవడం జరిగిందన్నారు. సిరికి ఒక కిడ్నీ అందుబాటులో ఉన్నప్పటికీ ఆ కిడ్నీ పెట్టడానికి సుమారుగా 15 నుండి 20 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారని అన్నారు. సిరి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని తన మేనకోడలైన సహస్ర పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే సిరికి ఆర్థిక సహాయం అందించాలని ఆర్థిక సాయం అందించేవారు. సిరి తల్లిదండ్రులైన వారి నంబర్లకు 93 98557486. 8977479397 సంప్రదించగలరని సురభి శ్రీధర్ దాతలను కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజర్ జక్కం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులతో వంట పనులు

**టీ మీడియా, ఆగస్టు 5,యర్రగొండపాలెం (ప్రకాశం) :**



యర్రగొండపాలెం పట్టణం లోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో విద్యార్థులతో ఆదివారం వంట పనులు చేయించారు. ఆ పాఠశాలలో 600 మంది దాకా విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. కాగా ప్రతి వారం ఏదో ఒక తరగతి నుంచి ఏడు నుంచి ఎనిమిది మంది విద్యార్థులతో వంట పని చేయిస్తునట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఈ ఆదివారం మెనూలో చపాతి ఉండగా విద్యార్థులతో 600 చపాతీలను చేయించిన్నట్లు విద్యార్థులు తెలిపారు. తమతో వంట సిబ్బంది బలవంతంగా వంట పనులు చేయిస్తున్నారని కొందరు విద్యార్థులు చెబుతుండగా తామే ఆదివారం కావడంతో వంటవారికి సాయం చేస్తున్నామని మరికొందరు అంటున్నారు. కాగా ఇలా విద్యార్థులతో వంట పనులు చేయించడం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



## మున్సిపాలిటీని కైవసం చేసుకునే దిశగా బిజెపి అడుగులు

**టీ మీడియా, ఆగస్టు 5, వనపర్తి బ్యూరో :**


వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చురాం అధ్యక్షతన కొందరికి నూతనంగా బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి.నారాయణ పాల్గొన్నారు. బచ్చురాము మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల్లో 17 వేల ఓట్లు కు పైగా రావడం ద్వారా 26 వార్డులలో లీడ్ వచ్చిందని. కాంగ్రెస్ లో రెండు వర్గాలు ఉండటంవల్ల ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని కాంగ్రెస్ అంటే రజాకారుల పాలన కాబట్టి కాంగ్రెస్కు ఓటు వేయనికే ప్రజల సిద్ధంగా లేరు టిఆర్ఎస్ నుంచి. బిఆర్ఎస్ వచ్చినప్పుడు తెలంగాణలో ఎవరికీ న్యాయం చేయలేదు. మాజీ టిఆర్ఎస్ సీఎం కేసీఆర్ దళిత బందు అని చెప్పి మోసం చేసి దళితుల ఓట్లతోన గద్దెనెక్కిన దళితులను మర్చిపోయిండు తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎస్ ప్రవీణ్ ను తిట్టిన కేసీఆర్ ని మరి ఏ విధంగా పార్లమెంటు అభ్యర్థిగా నిలబెట్టిందో వారికి వారికి తెలియదు టిఆర్ఎస్పార్టీని పార్లమెంటు ఎన్నికల్లోనే ప్రజలు మరిచిపోయారని వారికి వ్యాఖ్యానించారు. బిజెపి రాష్ట్ర పిలుపుమేరకు అన్ని మండల గ్రామాల్లో సర్పంచ్లను గెలిపించుకోవాలని మరి అదేవిధంగా మున్సిపల్ కౌన్సిలర్ గెలిపించుకోవాలని సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఇన్చార్జి బి.శ్రీశైలం,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ వనపర్తి జిల్లా పరిషత్తు చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి వారి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యుడు రాము ,పట్టణ ప్రధాన కార్యదర్శిగా దంతోజి నవీన్ చారి, అరవింద్, పట్టణ కార్యదర్శిగా రణధీర్,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా రవి కుమార్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడి గా ఆకుపోగు చాణిక్య, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా, సింగమోని రాఘవేందర్ కమిటీలను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుమారస్వామి, సీతారాములు, జిల్లా కోశాధికారి భాసెట్టి శీను, మోర్చా రాష్ట్ర నాయకురాలు అలివేలమ్మ, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము శామ్యూల్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు రాధమ్మ, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, దళిత మోర్చా సీనియర్ నాయకులు నారాయణ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బాబురావు, సుబ్రహ్మణ్యం, పట్టణ ఉపాధ్యక్షులు పెద్ద మారి రాము, సీనియర్ నాయకులు గోపీనాథ్, రామకృష్ణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పుట్టినరోజు సందర్భంగా కుర్చీల వితరణ

**టీ మీడియా ఆగష్టు 5, ఓదెల:**

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం, కొలనూరు గ్రామానికి చెందిన , వివో,సుల్తానాబాద్ మండలంలోని మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ఓదెల మండలంలోని వనిత కుమార్ దంపతుల ద్వితీయ పుత్రిక తన్విత,పుట్టినరోజు పురస్కరించుకొని వికలాంగుల పునరావాస కేంద్రానికి మౌలిక వసతుల కోసం 12 కుర్చీలు వితరణ చేయడం జరిగింది అలాగే పిల్లలకు కూరగాయలతో భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఐకెపిసిసి మారెళ్ళ శ్రీనివాస్ రాజకుమారి వివో ఏలు పద్మ రజిత వరం జ్యోతి మరియు బ్యాంకు మిత్ర దివ్య హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా మండల సమాఖ్య ఏపిఎం వన్ శ్రీనివాస్, ఏపిఎం టు గీత,ఐకెపిసిసి అరుణ, కంప్యూటర్ ఆపరేటర్ ధర్మేంద్ర సెంటర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అధికారులు

**టీ మీడియా, ఆగష్టు 5 ఓదెల:**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కేంద్రం లో తేది.05 నుండి 09 వరకు జరిగే స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఓదెల మండల ప్రత్యేక అధికారి శ్రీమతి సంధ్యారాణి ఎస్సీ కాలనీలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను,మోడల్ స్కూల్, కేజీబీవీ సెంటర్, అంగన్వాడి కేంద్రా%శీ%, బాలుర వసతి గృహం, సందర్శించడం జరిగింది, అనంతరం మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# అంధకారంలో జీవన పరిస్థితి

- సింగరేణి కార్పొరేట్ మిత్రులకు దారాదత్తం చేస్తుంది
- సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు విజయ్ రాఘవన్




**టీ మీడియా, ఆగస్టు 5, భద్రాద్రి కొత్తగూడెం:**
బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవన పరిస్థితి అంధకారంలోకి నెట్టి వేసినట్లు అయిందని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు విజయ్ రాఘవన్ అన్నారు.సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ముగింపు సభ సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్లో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఆరు జిల్లాల ప్రజల బతుకులకు సంభందించిన సమస్యపై సిపిఎం రాష్ట్ర కమిటీ యాత్ర నిర్వహించందని అన్నారు.బీజేపీ ప్రభుత్వంలో నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకాయని, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని అన్నారు. అయినా ప్రజల భాధలు పట్టించుకోకుండా తన మిత్రులు కార్పొరేట్ సభ్యులకు లాభాలు తెచ్చిపెట్టడం కోసం దేశ సంపదను కట్టబెట్టడానికి ఉవ్విలూరుతున్నారని విమర్శించారు.దేశంలో నిరుద్యోగం నలభై శాతానికి పెరిగిందని వారి సమస్య పరిష్కారం కొరకు కృషి చేయట్లేదని అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకించి తక్కువ సీట్లు. ఇచ్చారని కొన్ని పార్టీలు ఆయనకు మద్దతు ఇచ్చి అధికారం ఇవ్వడానికి సహకరించాయని అన్నారు. వారికి బహుమతిగా సింగరేణి బొగ్గు బ్లాకులను కట్టబెడుతున్నారని విమర్శించారు..కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలు వ్యతిరేకించే దమ్ము ఎర్రజెండాకు మాత్రమే ఉందని అన్నారు.అందుకే సింగరేణి పరిరక్షణ కొరకు సిపిఎం నికరంగా పోరాడుతూ తన దేశ భక్తిని చాటుకుంది అన్నారు.సింగరేణి లాభాల్లో నడుస్తుందని అందుకే కార్పొరేట్ కళ్ళు దాని పై పడిందని, వారికి లాభాల కోసమే ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. సింగరేణి ప్రైవేటీకరించం అంటూనే బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ పెడుతున్నారని ఎద్దేవా చేశారు.

### సింగరేణి పరిరక్షణ కొరకు ఉద్యమం కొనసాగిస్తాం: ఎస్ వీరయ్య

తెలంగాణలో సింగరేణి పరిరక్షణ కోసం ఉద్యమం కొనసాగిస్తాం అని వీరయ్య అన్నారు.అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయాలని కోరారు. సింగరేణి వేలం ప్రక్రియకు వ్యతిరేఖంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.సింగరేణి ప్రైవేటీకరణ అయితే సింగరేణి కుటుంబాలకు మాత్రమే కాదు రాష్ట్ర ప్రజలకు కూడా నష్టమే అనై అన్నారు....ప్రజల సంపదను భావితరాలకు అందించడం కోసం భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ఆషయ్య కాసాని ఐలయ్య మందా నరసింహారావు జగదీష్ మచ్చా వెంకటేశ్వర్లు ఏ జే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం జ్యోతి లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మరో 400 కోట్లు స్వాహా..

- స్కీముల ద్వారా పెద్ద మొత్తంలో వసూళ్లు



**టీ మీడియా ,ఆగష్టు 5, హైదరాబాద్ :**
తాజాగా హీరా గోల్డ్ లో ఈడీ సోదాలు ముగిసాయి. నౌ హీరా షేక్ 400 కోట్ల రూపాయల వరకు అక్రమంగా సంపాదించారని గుర్తించారు అధికారులు. రెండు రోజులపాటు ఐదు చోట్ల సోదాలు ఈడి నిర్వహించారు. అధిక మొత్తంలో వడ్డీ ఆశ చూపెట్టి వేల కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు గుర్తించారు. వివిధ స్కీముల ద్వారా పెద్ద మొత్తంలో నౌ హీరా షేక్ వసూళ్లు చేపట్టారు. పెద్ద మొత్తంలో ఆస్తుల పత్రాలను స్వాధీన పరుచుకుంది ఈడి. 38% వడ్డీ ఇస్తానంటూ భారీ వసూలుకు నౌహీరా షేక్ పాల్పడ్డాడు. ఈ దాడులలో 12 అధునాతన లగ్జరీకారులను స్వాధీన పరుచుకుంది ఈడి. అలాగే 90 లక్షల రూపాయల నగదును స్వాధీన పరుచుకుంది. నౌ హిరా షేక్ మీద 13 ఆస్తుల పత్రాలు, బినామీ పేర్ల మీద 11 ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా 45 కోట్ల రూపాయల ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే 25 కోట్ల విలువ చేసే బినామీ ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.ఇంకా యూఏఈకి పెద్ద మొత్తంలో హవాలా ద్వారా నగదు బదిలీ చేసినట్లు గుర్తించారు. విదేశాల్లోనూ పెద్ద మొత్తంలో ఆస్తులను గుర్తించ్చారు అధికారులు. అధిక వడ్డీ, బంగారం పేరు తోటి వసులోకి పాల్పడ్డాడు నౌ హీరా షేక్. గతంలోనూ నౌహీరా షేక్ ని అరెస్టు చేసారు ఈడి అధికారులు.

# బంగ్రాదేశ్‌లో చెలరేగిన హింస....

(మొదటిపేజీ తరువాయి..)
మంత్రిత్వశాఖ సూచించింది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నివశిస్తున్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అత్యవసర పరిస్థితుల్లో ఆ దేశంలోని భారతీయులు 8801958383679, 8801958383680, 8801937400591 ఫోన్ల ద్వారా సంప్రదించాలని భారత విదేశాంగ శాఖ పేర్కొంది.

### షేక్ హసీనా రాజీనామా.. సైన్యం అల్టిమేటం

ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల మధ్య బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసినట్లు స్థానిక మీడియా సోమవారం ప్రకటించింది. హసీనా మిలటరీ హెలికాప్టర్‌లో దేశాన్ని విడిచి సురక్షిత ప్రాంతానికి వెళ్లినట్లు తెలిపింది. తనతో పాటు ఆమె సోదరి షేక్ రెహనా కూడా ఉన్నారు. షేక్ హసీనా రాజీనామా చేయాలంటూ పెద్ద ఎత్తున ఆందోళనకారులు రాజధానిలోని గోనో భవన్‌ను చుట్టుముట్టినట్లు స్థానిక మీడియా, ప్రధాని అధికారిక కార్యాలయం పేర్కొంది. 45 నిమిషాల్లో పదవీ విరమణ చేయాలని బంగ్లాదేశ్ సైన్యం అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. దేశాన్ని తమ నియంత్రణలోకి తీసుకునేందుకు యత్నిస్తోందని పేర్కొంది. హసీనా రాజీనామా అనంతరం బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ స్థానిక రాజకీయ నేతలతో సమావేశమైనట్లు తెలిపింది.కర్ఫ్యూ, ఉద్రిక్తతలను లెక్క చేయకుండా సోమవారం వేలాది మంది విద్యార్థులు రాజధాని ఢాకాకు లాంగ్ మార్చ్ చేపట్టారు. ఉద్యోగాల్లో వివాదాస్పద కోటాను రద్దు చేయాలంటూ గత నెల నుండి విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్న సంగతి తెలిసిందే.



# తెలంగాణ స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర

- వెల్లడించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టీ మీడియా,ఆగస్టు 5,హైదరాబాద్ బ్యూరో :**
ప్రజాప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక 'తెలంగాణ స్కిల్యూనివర్సిటీ'కి చైర్మన్‌గా ప్రఖ్యాత పారిశ్రామికవేత్త, దాత, మహీంద్రా గ్రూప్ అధినేత పద్మభూషణ్ ఆనంద్ మహీంద్ర గారు వ్యవహరిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి గారు ఆదివారం న్యూజెర్సీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ స్కిల్ యూనివర్సిటీకి చైర్మన్‌గా వ్యవహరించడానికి ఆనంద్ మహీంద్ర అంగీకరించారని, కొద్ది రోజుల్లోనే వారు బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.తెలంగాణ యువతను ప్రపంచంలోనే ఉత్తమ నైపుణ్యం కలిగినవారిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటైన తెలంగాణ స్కిల్ యూనివర్సిటీకి అంతర్జాతీయంగా పేరున్న ప్రముఖుడినే అధినేతగా నియమిస్తామని ముఖ్యమంత్రి గారు ఇటీవల అసెంబ్లీలోనూ ప్రకటించారు. ఆనంద్ మహీంద్రా గ ఇటీవల హైదరాబాద్ లో ముఖ్యమంత్రి గారితో సమావేశమైన సందర్భంలోనూ తెలంగాణ స్కిల్ యూనివర్సిటీపై చర్చలు జరిపారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల కేంద్రంగా అభివృద్ధి కానున్న ఫ్యూచర్ సిటీ పరిధిలో బ్యాగరికంచె వద్ద తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ భవనానికి ముఖ్యమంత్రి గతవారం శంకుస్థాపన చేశారు. యూనివర్సిటీలో 17 రకాల కోర్సుల్లో ఏటా 20వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ ఇవ్వడంతోపాటు ఆయా కంపెనీల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించే ఏర్పాటు చేశారు.

రాబోయే సంవత్సరాల్లో ఏడాదికి లక్ష మందికి శిక్షణ ఇచ్చేలా స్కిల్ వర్సిటీని విస్తరించనున్నారు. బ్యాగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (%జూజక్ష్మీ%) భవంతి నుంచి స్కిల్ యూనివర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి.



# విధుల్లో ఉన్న రైల్వే పోలీసులకు ట్రావెల్ అథారిటీ లేదా టిక్కెట్ తప్పనిసరి

**టీ మీడియా, ఆగస్టు 5, అహ్మదాబాద్:**
విధుల్లో ఉన్న ప్రభుత్వ రైల్వే పోలీస్ (జీఆర్పీ), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) సిబ్బందికి తప్పనిసరిగా ట్రావెల్ అథారిటీ లేదా రైలు ప్రయాణానికి టికెట్ కొనుగోలు చేయాలని రైల్వే స్పష్టం చేసింది. కేవలం ఐడీ కార్డు మాత్రమే ఉంటే సరిపోదని పేర్కొంది. అధికారిక విధుల్లో ఉండగా ప్రమాదం జరిగినందున పరిహారం కోరుతూ రైల్వే కానిస్టేబుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. అలాగే సిబ్బందికి డ్యూటీ కార్డ్ పాస్‌లను జారీ చేయడంలో రైల్వే నిర్లక్ష్యంపై మండిపడింది. 2019 నవంబర్ 13న జీఆర్పీ కానిస్టేబుల్ రాజేష్ బగుల్ అధికారిక విధుల కోసం గుజరాత్‌లోని సూరత్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. సూరత్-జామ్‌నగర్ ఇంటర్‌సిటీ రైలులో బరూచ్‌కి తిరిగి వస్తుండగా పాలేజ్ స్టేషన్‌లో పడిపోయాడు. ఎడమ కాలుకు తీవ్ర గాయం కావడంతో మోకాలి పైభాగం వరకు తొలగించారు.దీంతో రైల్వే విధుల్లో ఉన్న తాను ప్రమాదానికి గురయై కాలు కోల్పోయానని, వడ్డీతో సహా రూ. 8 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని రైల్వేను రాజేష్ డిమాండ్ చేశాడు. దీని కోసం రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాడు.కాగా, దిగాలనుకున్న స్టేషన్‌ను దాటిన తర్వాత రైలు దిగేందుకు రాజేష్ ప్రయత్నించడంతో పడిపోయి ఉండవచ్చని రైల్వే వాదించింది. అలాగే రైలులో అధికారిక ప్రయాణాన్ని నిరూపించడంలో అతడు విఫలమయ్యాడని పేర్కొంది. తప్పనిసరిగా ట్రావెల్ అథారిటీ కలిగి ఉండాలని లేదా రైలు ప్రయాణానికి సంబంధించిన టికెట్ కొనుగోలు చేయాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నష్టపరిహారం కోసం అతడు దాఖలు చేసిన పిటిషన్‌ను రైల్వే ట్రిబ్యునల్ కొట్టివేసింది.

# వ్యక్తిగత భద్రత విషయంలో హైకోర్టును ఆశ్రయించిన జగన్



**టీ మీడియా, ఆగస్టు 5,అమరావతి:**
తనకు సెక్యూరిటీ పెంచాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్. కూటమి ప్రభుత్వం వచ్చాక తనకు సరిగా సెక్యూరిటీ కల్పించట్లేదని%ొ% తనకు కేటాయించిన వాహనం కూడా సరిగా లేదంటూ పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. తనకు ఉన్న సెక్యూరిటీని కొనసాగించేలా కోర్టు ఆదేశాలు జారీ చేయాలని వైఎస్ జగన్ పిటిషన్‌లో కోరారు. రిపేర్‌లో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తనకు ఇచ్చారంటూ కోర్టుకు కొన్ని ఆధారాలు అందజేశారు. ఇక జగన్ పిటిషన్‌ను స్వీకరించిన ధర్మాసనం%ొ%త్వరలోనే విచారణ చేపట్టే అవకాశం కనిపిస్తోంది. ఇక కావాలనే తనను కూటమి ప్రభుత్వం.. టార్గెట్ చేస్తుందని ఫైర్ అయ్యారు జగన్.జగన్ అధికారంలో ఉన్నప్పుడు హై సెక్యూరిటీ ఉండేది. తాడేపల్లి నివాసం దగ్గర పెద్ద ఎత్తున సెక్యూరిటీ పనిచేసేది. జగన్ ఇంటికి వెళ్లే దారిలోనూ చెక్ పోస్టులు ఉండేవి. సుమారు 300 మంది రక్షణలో జగన్ ఉండేవారు. అయితే ఏపీలో పాలన మారడంతో.. ఆయన సెక్యూరిటీ విషయంలోనూ మార్పులు జరిగాయి. పెద్ద ఎత్తున సెక్యూరిటీని తొలగించారు. దీంతో ప్రైవేట్ సెక్యూరిటీని పెట్టుకున్న ఆయన%ొ% ప్రభుత్వ తీరుపై నిప్పులు కక్కుతున్నారు. ఏపీలో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా%ొ% కావాలనే తన సెక్యూరిటీ విషయంలో ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. తనకు గతంలో ఉన్న భద్రతను కొనసాగించాలన్నారు. ప్రాణహాని ఉన్న అంశాన్ని కూడా పరిశీలించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ%ొ% హైకోర్టును ఆశ్రయించారు. మొత్తంగా%ొ% సెక్యూరిటీ విషయంలో జగన్ హైకోర్టుకు వెళ్లడం చర్చనీయాంశమైంది.

# కోచింగ్ సెంటర్లు 'డెత్ ఛాంబర్స్' లాంటివి..

- అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయ్
- సుప్రీం ధర్మాసనం



**టీ మీడియా, ఆగస్టు 5,ఢిల్లీ :**
ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్ నగర్ లో గల ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం తెలిసిందే. రావూస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో గత నెల 27 శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనలో సివిల్స్ అభ్యర్థుల మృతిపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ మేరకు కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.విచారణ సందర్భంగా కోచింగ్ సెంటర్లను సుప్రీం ధర్మాసనం 'డెత్ ఛాంబర్స్'గా అభివర్ణించింది. అభ్యర్థుల జీవితాలతో కోచింగ్ సెంటర్లు ఆడుకుంటున్నాయని వ్యాఖ్యానించింది. ఈ ఘటన ఓ కనువిప్పు లాంటిదని పేర్కొంది. అన్ని భద్రతా ప్రమాణాలను పాటించే కోచింగ్ సంస్థలకే అనుమతులు ఇవ్వాలని ఆదేశించింది. ఈ మేరకు రావూస్ ఘటన నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ.. కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.

## బేస్‌మెంట్‌లోకి వరద.. ముగ్గురు విద్యార్థులు జలసమాధి

ఢిల్లీ లోని ఓల్డ్ రాజేందర్ నగర్ లో గల ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం తెలిసిందే. రావూస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో గత నెల 27 శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రాత్రి 7 గంటల సమయంలో రావుస్ స్టడీ సర్కిల్ బేస్‌మెంట్‌లోకి ఒక్కసారిగా వరద నీరు చేరింది. ఈ సమయంలో బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో దాదాపు 18 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 15 మంది ఎలాగోలా బయటపడగా, ముగ్గురు మాత్రం నీటిలో మునిగిపోయారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఢిల్లీ అగ్నిమాపక శాఖ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వచ్చి వారిని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈ ఘటనలో తెలంగాణలోని మంచిర్యాల జిల్లాకు చెందిన తాన్యా సోని(21), ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్‌కు చెందిన శ్రేయ యాదవ్(25), కేరళలోని ఎర్నాకుళంకు చెందిన నవీన్ దల్విన్(29) వరదనీటిలో మునిగి మరణించారు. లైబ్రరీ డోర్‌కు బయోమెట్రిక్ వ్యవస్థ ఉందని, ఇది లాక్ అయిపోవడం వల్లే వీరు బయటకు రాలేకపోయారని పలువురు విద్యార్థులు చెప్తున్నారు.

# ఉద్యమకారుడికి ఘన సన్మానం



**టీ మీడియా, ఆగస్టు 5, వనపర్తి బ్యూరో :**
ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాల క్రితం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ లో విద్యార్థి దశ నుండి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేసిన అనేక పోరాటాలలో ధర్నాలో రాస్తారోకలో పాల్గొని అనేక ఉద్యమాలు చేసిన తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటపాక హుస్సేన్ కి వనపర్తి నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులకు సన్మానం



**టీ మీడియా, ఆగస్టు 5, వనపర్తి బ్యూరో :**
వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులకు సన్మాన చేశారు.వనపర్తి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులకు అందరికీ రిజర్వేషన్ పోరాట సమితి వనపర్తి నియోజకవర్గ సన్మాన సభ కార్యక్రమం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మాదిగ నాయకులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ కొరకు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటం చేసిన నాయకులకు శాలువాతో ఘన సన్మానం చేశారు.



# మహిళను హింసించిన కేసులో..డీఐతో సహా ఆరుగురు సస్పెన్షన్

**టీ మీడియా ,ఆగష్టు 5, హైదరాబాద్:**
షాద్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో సునీత అనే దళిత మహిళను హింసించిన కేసులో ఉన్నతాధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ (డీఐ) రామిరెడ్డితో పాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు.ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ఏసీపీ రంగస్వామి తన నివేదికను సీపీకి సమర్పించారు. నివేదిక ఆధారంగా బాధ్యులను గుర్తించి వారిని సస్పెండ్ చేసినట్లు సీపీ వెల్లడించారు.షాద్ నగర్ దళితవాడలో నివసించే నాగేందర్ తన ఇంట్లో 22.5 తులాల బంగారం, రూ.2 లక్షల నగదు చోరీ అయ్యాయంటూ జులై 24న పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయన ఎదురింట్లో భీమయ్య, సునీత (35) దంపతులు నివసిస్తున్నారు.కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఈ దంపతులపై అనుమానంతో డీఐ రామిరెడ్డి 26వ తేదీన పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. తాము చోరీ చేయలేదని వారు చెప్పడంతో ఇంటికి పంపేశారు. 30వ తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో పోలీసులు మళ్లీ వచ్చి.. రాణాకు తీసుకొచ్చి తీవ్రంగా కొట్టారని బాధిత మహిళ సునీత ఆరోపించారు.




# స్వచ్ఛతపై స్కూల్ పిల్లలతో ర్యాలీ

**టీ మీడియా ,ఆగష్టు 5, ఓదెల:**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామం లో స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం లో భాగంగా, జడ్.పి.హెచ్.ఎస్, పాఠశాల పిల్లలతో, గ్రామ పురవీధుల వెంబడి, ర్యాలీ నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో,స్పెషల్ ఆఫీసర్,తిరుపతి,కార్యదర్శి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్డి నవీన్, ఐకేపీ, విఓఏ, వనజ, లావణ్య, రవళి, ఆశ, వర్కర్, లు స్వప్న, నసీమ, శివలిలా, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, రమేష్,జైపాల్, రామకృష్ణ, శ్రీనివాస్, రవి,సృజన,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ బృందంతో సమావేశమైన మంత్రి

**టీ మీడియా, ఆగస్టు 5, వనపర్తి బ్యూరో :**
పెంట్లవెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆదివారం నాడు విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ కొల్లాపూర్ నియోజకవర్గంలోని 7 మండలాల కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయ బృందం జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ ఇతర అధికారులతో నేడు సమీక్ష సమావేశం నిర్వహించారు.పాఠశాలలో విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఆదివారం నాడు జరిగిన అస్వస్థత పై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని ఆదేశించారు. విద్యార్థినిల ఆహార భద్రత,విద్య విషయంలో మరొకసారి ఇలాంటివి జరగకూడదు అని ఉపాధ్యాయ బృందాన్ని మరియు అధికారులను మంత్రి జూపల్లి హెచ్చరించారు.